క్లుప్తంగా

నేడు క్రీడాకారుల సమావేశం

పుంగనూరు: పట్టణంలోని కబడ్డీ మాజీ క్రీడాకారుల సమావేశం ఆదివారం ఉదయం 11 గంటలకు బీఎంఎస్‌క్లబ్‌లో నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ వేసవిలో కబడ్డీపై క్రీడాకారులకు శిక్షణ ఇచ్చే విషయమై చర్చిస్తామన్నారు. క్రీడాకారులు రామచంద్ర, హేమంత్‌కుమార్ పాల్గొన్నారు.

డీఎస్పీగా శివభాస్కర్ రెడ్డి



కుప్పం: కుప్పం డీఎస్పీగా శివభాస్కర్‌రెడ్డి నియమితులయ్యారు. గత ఏడాది కుప్పంను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించి, ఆర్డీఓ, రెవెన్యూ సిబ్బందిని నియమించి డివిజన్ పాలన వ్యవస్థను ప్రభుత్వం ప్రారంభించింది. పోలీస్ శాఖకు ప్రత్యేకంగా డివిజన్ సిబ్బంది నియమించాలని ఉన్నత అధికారులు చర్యలు చేపట్టారు. ఇప్పటి వరకు పలమనేరు డీఎస్పీ సుధాకర్ రెడ్డి ఇన్‌చార్జిగా కొనసాగారు. ప్రస్తుతం రెగ్యులర్ డీఎస్పీగా శివభాస్కర్ రెడ్డి నియమితు లయ్యారు. రాజంపేట నుంచి ఆయనను ఇక్కడికి బదలీ అయ్యారు. త్వరలోనే ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు.

యూనిఫాం తప్పనిసరి



సోమల: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సచివాలయాల సిబ్బంది తప్పక యూనిఫాం ధరించాలని, లేదంటే చర్యలు తప్పవని ఎంపీడీఓ నాగరాజ సూచించారు. శనివారం మండలంలోని ఇరికిపెంట సచివాలయాన్ని ఆయన తనిఖీ నిర్వహించారు. జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాల పురోగతిని తెలుసుకున్నారు. త్వరిగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పథకాల అమలు, వలంటీర్ల పనితీరుపై ఆరా తీశారు.

ఆర్టీసీ డిపోలో సంబరాలు

పుంగనూరు: పుంగనూరు ఆర్టీసీ డిపోను ప్రారంభించి మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శనివారం సంబరాలు నిర్వహించారు. వైఎస్సార్ మజ్దూర్ అధ్యక్షుడు జయరామిరెడ్డి, మేనేజర్ సుధాకరయ్య ఆధ్వర్యంలో సిబ్బంది కేక్ కట్ చేసి పంచారు. జయరామిరెడ్డి మాట్లాడుతూ డిపోను ప్రారంభించిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డికి, రాష్ట్ర మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగులు పీఆర్.కృష్ణ, కరీముల్లా, చంద్రప్ప, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ షెడ్ పనులపై సమీక్ష

సోమల: సోమల సచివాలయంలో పీఓ శోభారాణి అధ్యక్షతన వాటర్ షెడ్ పనులపై శనివారం సమీక్ష జరిగింది. వైస్ చైర్మన్ పీఎల్ఆర్ రాజారెడ్డి మాట్లాడుతూ పంచాయతీలో చేపడుతున్న పనులను వివరించారు. సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు మొగిలప్పగారి శ్రీనివాసులు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు రమణయ్య, పంచాయతీ కార్యదర్శి సుధాకర్ కుమార్, సభ్య లు పాల్గొన్నారు.

సచివాలయం తనిఖీ



పెద్దపంజాణి: మండలంలోని పెద్దకాపల్లి గ్రామ సచివాలయాన్ని శనివారం ఎంపీడీఓ టి.శ్రీనివాస విశ్వనాథ్ తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్, రికార్డులను పరిశీలించారు. ఎస్‌డీజీ, ఆయుష్మాన్ భారత్, హౌసింగ్ ఈకేవైసీ ప్రగతిని పరిశీలించారు. సచివాలయ సిబ్బంది తప్పని సరిగా యూనిఫాం ధరించి విధులకు హాజరుకావాలని సూచించారు. విస్తరణ అధికారి పవన్‌కుమార్, పీఎస్ విశ్వమాలిని, సర్పంచ్ చంద్రమోహన్, ఎంపీటీసీ సభ్యురాలు పావని పాల్గొన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

వైఎస్సార్ క్రాంతి పథంలో రుణాలు తీసుకున్న గ్రూపు మహిళలు సక్రమంగా వినియోగించుకుని సకాలంలో చెల్లించాలని ఎంపీడీఓ టి.శ్రీనివాస్ విశ్వనాథ్ పేర్కొన్నారు. శనివారం పెద్దకాపల్లెలో జరిగిన నెలవారి సభ్య సమావేశానికి హాజరై ప్రసంగించారు.

కర్ణాటక ఎన్నికలకు 200 మంది సిబ్బంది

చిత్తూరు అర్బన్: కర్ణాటక రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి చిత్తూరు పోలీసు శాఖ నుంచి 2500 మంది సిబ్బంది శనివారం రాత్రి బయలుదేరి వెళ్లారు. ఈనెల 10న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు ఎన్నికల సంఘం జిల్లా నుంచి పోలీసు సిబ్బందిని కోరింది. వందమంది చొప్పున కానిస్టేబుళ్లు, హోంగార్డులను కేటాయిస్తూ రిశాంత్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

మళ్లీ జగనన్నే సీఎం కావాలి

- పల్లెల్లో ప్రజల ఆకాంక్ష
- గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్సీ భరత్



అభివృద్ధి రుజువు పుస్తకాలను అందజేస్తున్న ఎమ్మెల్సీ భరత్

కుప్పంరూరల్: ఏ గ్రామానికి వెళ్లినా మళ్లీ జగనన్నే సీఎం కావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు భరత్ తెలిపారు. శనివారం కుప్పం మండలం ఉర్లవోబనపల్లె పంచాయతీ, కూర్మానుపల్లెలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. 290 ఇళ్లను సందర్శించారు. పథకాల లబ్ధిని వివరించారు. అభివృద్ధి రుజువు పుస్తకాలను అందజేశారు. డ్రైనేజీ, రెవెన్యూ, పైపులైన్, అమ్మ ఒడి, పెన్షన్ వంటి సమస్యలను అక్కడే ఉన్న అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ, సంవత్సరానికి పైగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటున్నానని తెలిపారు.

ఎక్కడికి వెళ్లినా అపూర్వ స్వాగతాలతో పాటు మళ్లీ జగనన్నే సీఎం కావాలని జనం ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో జరిగిన మోసాన్ని జనం గుర్తించారని, జగనన్న చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి ఆయనకు మద్దతుగా నిలుస్తున్నారని చెప్పారు. ఉర్లవోబనపల్లె పంచాయతీలో 35 ఏళ్లుగా ఎమ్మెల్యేగా చంద్రబాబు తాగునీరు, కాలువల నిర్మాణాలు చేపట్టలేకపోయారని ఆరోపించారు. జగనన్న ప్రభుత్వం రాగానే సర్పంచ్ అబ్బు ఆధ్వర్యంలో పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. జనం తమకు ఓట్లు వేయక పోయినా, అర్హులైతే చాలు అడిగిన వెంటనే పథకాలు అందిస్తున్నామని చెప్పారు. సచివాలయ వ్యవస్థ తీసుకువచ్చి ముఖ్యమంత్రి దేశానికే ఆదర్శంగా నిలిచారని అన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో వలంటీర్ల వ్యవస్థ లేకుంటే పరిస్థితి మరోలా ఉండేదని తెలిపారు. సచివాలయ వ్యవస్థ రావడంతో ప్రజలు జిల్లా, మండల కేంద్రాలకు వెళ్లే పని లేకుండా గ్రామంలోనే సమస్యలు పరిష్కరించుకుంటున్నారని చెప్పారు. నాయకులు మురుగేష్, అబ్బు, సతార్‌సాహెబ్ రమేష్, గణపతి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎక్కువ కేసులు పరిష్కరిద్దాం



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు

- 13న జాతీయ లోక్ అదాలత్
- సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు

పలమనేరు: పట్టణ సమీపంలోని ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ప్రాంగణంలో ఈనెల 13 జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా పోలీసులు, న్యాయవాదులు కృషి చేయాలని పలమనేరు సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక కోర్టులో శనివారం ఆయన జూనియర్ సివిల్ జడ్జి రవితో కలసి నియోజకవర్గంలోని పోలీసులు, న్యాయవాదులతో సమావేశాన్ని నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గమని, కక్షిదారులు అనవసరమైన పంతాలకు పోకుండా కేసులను రాజీ చేసుకుని శాంతిపూర్వకంగా ఉండేలా జీవించాలన్నారు. లోక్ అదాలత్‌లో ప్రిలిటిగేషన్ కేసులను కూడా పరిష్కరించుకోవచ్చునని సూచించారు. చెక్‌బౌన్స్, జీవనాధారం, వేధింపులు, గృహహింస తదితర సివిల్, క్రిమినల్ కేసులను రాజీ చేసుకునేందుకు ఇది మంచి అవకాశమన్నారు. కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్ శ్రేయస్కరమని తెలిపారు. మండలాల్లో పోలీసులు లోక్‌అధాలత్‌పై ప్రత్యేక చొరవచూపాలని సూచించారు. పలమనేరు, గంగవరం, సీఐలు బైరెడ్డిపల్లె, వీకోట మండలాల ఎస్‌ఐలు పాల్గొన్నారు.



పుంగనూరు: సమావేశమైన న్యాయమూర్తులు వాసుదేవరావు, కార్తీక్, సింధు

లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

పుంగనూరు: పట్టణంలోని కోర్టు ఆవరణలో ఈనెల 13న జరుగనున్న జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని సీనియర్ సివిల్‌జడ్జి వాసుదేవరావు కోరారు. శనివారం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి కార్తీక్, అడిషినల్ జూనియర్ సివిల్‌జడ్జి సిందుతో కలసి అధికారులతో సమావేశం నిర్వహించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్‌అదాలత్‌లో రాజీకి అనువైన కేసులను పరిష్కరిస్తామన్నారు. తద్వారా కాలంతో పాటు డబ్బు ఆదా చేయడమే కాక ఇరువురి మధ్య స్నేహపూర్వక వా తావరణం నెలకుంటుందని తెలిపారు. ఎస్‌ఈబి సీఐ సీతా రామిరెడ్డి, ఎస్‌ఐలు మోహన్‌కుమార్ , శ్రీ నివాసులు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా పౌర్ణమి పూజలు



విశేషాలంకరణలో శ్రీలక్ష్మీనరసింహస్వామి

పుంగనూరు: మండలంలోని ఏడూరు గ్రామం వద్ద వెలసియున్న శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శనివారం పౌర్ణమి పూజలు వైభవంగా నిర్వహించారు. ఉదయం ప్రత్యేక అభిషేకపూజలు, అలంకరణలు జరిగాయి. హోమాలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

లోకోస్ యాప్‌పై శిక్షణ

రొంపిచెర్ల: స్వయం సహాయక సంఘాల లావాదేవీల పారదర్శకతకు ప్రభుత్వం లోకోస్ యాప్‌ను తీసుకుని వచ్చిందని ఏపీఎం బ్రహ్మానందరెడ్డి అన్నారు. శనివారం ఐకేపీ కార్యాలయంలో సంఘమిత్రలకు యాప్‌పై శిక్షణ ఇచ్చారు. సీసీలు వెంకట నారాయణ రావు, రమణారెడ్డి, డీఎంజీ లక్ష్మి పాల్గొన్నారు.

మద్యం షాపుల తనిఖీ



దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఎస్‌ఐ

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని ప్రభుత్వ మద్యం దుకాణాలను శనివారం ఎక్సైజ్ సబ్-ఇన్స్పెక్టరు రామకృష్ణ శాస్త్రి తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ సూపర్‌వైజర్లు ముందురోజు విక్రయాల నగదును మరుసటి రోజు ఆలస్యం లేకుండా బ్యాంకులో జమ చేయాలన్నారు.

స్థల సమస్య పరిష్కారం

పూతలపట్టు: ఆక్రమణకు గురైన స్థలాన్ని శనివారం అధికారులు, నాయకులు పరిష్కరించారు. మండలంలోని పాటూరు పంచాయతీ కొత్తపల్లెకు చెందిన ఓ వ్యక్తి ఆలయం పరిధిలోని కొంత స్థలాన్ని స్వాధీనం చేసుకున్నట్లు గ్రామస్తులు స్పందనలో ఫిర్యాదు చేశారు. శనివారం అధికారులు, నాయకులు స్థలాన్ని సర్వే చేసి సమస్యను పరిష్కరించారు. వైఎస్సార్ సీపీ నాయకుడు తలపులపల్లి బాబు రెడ్డి, తహసీల్దార్ విజయభాస్కర్ పాల్గొన్నారు.

సంఘమిత్రపై చర్యలు తీసుకోవాలి



అధికారులకు ఫిర్యాదు చేస్తున్న మహిళా సంఘ సభ్యులు

వి.కోట: వెలుగు గ్రూపుల్లో తమ సొమ్మును గోల్‌మాల్ చేసిన సంఘామిత్రపై చర్యలు తీసుకుని, మా సొమ్మును జమచేయాలని 'వెలుగు సభ్యులు ఆందోళన చేశారు. శనివారం మండలంలోని తోటకనుమ పంచాయతీ మోర్నపల్లెలో వెలుగు అధికారులు గ్రూపు సభ్యులతో సమావేశం నిర్వంచారు. మహిళా సభ్యులు మాట్లాడుతూ తమ పంచాయతీ పరిధిలోని గ్రూపుల తరుపున వసూలు చేసిన రూ.7 లక్షల వరకు గోల్‌మాల్ అయినట్లు తేలిందని తెలిపారు. ఆ నగదును తమకు చెల్లించాలని వెలుగు సీసీ లతో వాగ్వాదానికి దిగారు. అధికారులతో చర్చించి త్వరలోనే గ్రూపుల సొమ్మును రికవరీ చేస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో సభ్యులు శాంతించారు.

మెరిసిన సర్కార్ వారి విద్యార్థులు

పలమనేరు: పది పరీక్ష ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మంచి ప్రతిభను చూపారు. మండలంలో 79శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. 40మంది 500 కంటే ఎక్కువ మార్కులు సాధించినట్లు ఎంఈవో లీలారాణి తెలిపారు. 9 పాఠశాలల విద్యార్థులు 728 మందికి గానూ 507మంది ఉత్తీర్ణులయ్యారు.

గుడుపల్లెలో 57శాతం ఉత్తీర్ణత

గుడుపల్లె: గుడుపల్లె మండలంలో 57 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో శ్రీదేవి తెలిపారు. మండలంలో 11 జెడ్పీ ఉన్నత పాఠశాలలు, ఒక మోడల్ స్కూల్, కస్తూర్బా గురుకులానికి సంబంధించి 565 మంది పరీక్షలు రాశారు. వీరిలో 325 మంది ఉత్తీర్ణత సాధించారు.

గంగవరంలో..

గంగవరం: మండలంలో 15 జెడ్పీ హైస్కూళ్లలో 573 మందికి గానూ 390మంది పాసైనట్లు ఎంఈఓ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. మండలంలో 68 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు.

శాంతిపురంలో 50 శాతం ఉత్తీర్ణత

శాంతిపురం: మండలంలోని 20 ఉన్నత పాఠశాలల నుంచి పదవ తరగతి పరీక్షలు రాసిన 705 మందిలో 356 మంది ఉత్తీర్ణత సాధించారు.

పెద్దపంజాణి మండలంలో 64.92శాతం ఉత్తీర్ణత

పెద్దపంజాణి: మండలంలో 64.92శాతం ఉత్తీర్ణత సాధించారు. మండల వ్యాప్తంగా 667 మంది పరీక్షలు రాయగా, 433 మంది ఉత్తీర్ణులయ్యారని ఎంఈఓ హేమలత తెలిపారు.

బైరెడ్డిపల్లెలో 73.76 శాతం

బైరెడ్డిపల్లె : బైరెడ్డిపల్లె మండలంలో 73.76 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ సాయిలీల పేర్కొన్నారు.

చౌడేపల్లెలో..

చౌడేపల్లె: మండల వ్యాప్తంగా 510 మందికి గానూ 421 మంది పాసయ్యారు. మొత్తం 83 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ కేశవ రెడ్డి తెలిపారు. పేర్కొన్నారు. చౌడేపల్లె 86శాతం, పరికిదొన 74, చారాల 64, పుదిపట్ల 86, మేకలచిన్నేపల్లె 100 శాతం, మర్రిమాకులపల్లె 90 , కాటిపేరి 96, దాదేపల్లె 94, ఏ.కొత్తకోట హైస్కూల్‌లో 71 శాతం ఉత్తీర్ణత సాధించారు.

రామకుప్పంలో 81 శాతం

రామకుప్పం: మండలంలో 81శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారులు తెలిపారు. మొత్తం 800 మంది విద్యార్థులకు గానూ 644 మంది ఉత్తీర్ణత సాధించారు.

రొంపిచెర్ల: రొంపిచెర్ల బీసీ హాస్టల్ 22 మందికి 22 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో హసన్‌బాష తెలిపారు. మండలంలో 276 మందికిగాను 240 మంది ఉత్తీర్ణత సాధించి 86.9 శాతం ఫలితాలు సాధించారని తెలిపారు.

కావేటిగారిపల్లెలో వందశాతం ఉత్తీర్ణత

పులిచెర్ల (కల్లూరు): మండలంలో పదవతరగతి పరీక్షల్లో 377 మందికిగాను 314మంది ఉత్తీర్ణులై 83శాతం ఫలితాలు సాధించినట్లు ఎంఈఓ సిద్ధ రామయ్య తెలిపారు. కావేటిగారిపల్లె హైస్కూల్లో 16 మందికి 16మంది పాసై వందశాతం ఉత్తీర్ణత సాధించారు.

గురుకులంలో వంద శాతం ఉత్తీర్ణత

సదుం: మండలంలోని ఎంజేపీ గురుకుల పాఠశాలలో పది ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. 78 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. మండలంలో 87.3 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ శ్రీరాములు తెలిపారు.

సోమలలో ఉత్తమ ఫలితాల

సోమల: మండలంలోని ఐదు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. సోమలలో 55 శాతం, సూరయ్యగారిపల్లె 60, పెద్ద ఉప్పరపల్లె 53, నంజంపేట 69, కందూరు 72 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఇన్‌చార్జి ఎంఈఓ నిరంజన్ కుమార్ శనివారం తెలిపారు.

కుప్పం మండలంలో బాలికలదే హవా

కుప్పం: కుప్పం మండలంలో పదవతరగతి ఫలితాల్లో బాలికలే పైస్థాయిలో నిలిచారు. బాలికలు 72 శాతం, బాలురు 52 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు వరుసగా బాలికలకే దక్కాయి. మండలంలో 1,421మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 900 మంది ఉతీర్ణత సాధించారు.


పుంగనూరులో..

పుంగనూరు: పట్టణం, మండలంలో పదో తరగతి పరీక్షల్లో బాలికలే టాప్‌గా నిలిచారు. మండలం, మున్సిపాలిటీలోని 17 హైస్కూళ్లలో 61.96 శాతం ఫలితాలు సాధించినట్లు ఎంఈవో చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.

బీసీ హాస్టల్ విద్యార్థుల ప్రతిభ

పలమనేరు: పట్టణంలోని బీసీ హాస్టల్ విద్యార్థులు టెన్త్ ఫలితాల్లో మంచి ప్రతిభను కనబరిచిట్టు వార్డెన్ సోమసుందర్ రెడ్డి తెలిపారు. పరీక్షలకు 17మంది హాజరుకాగా, 15మంది ఉత్తీర్ణత సాధించి 88శాతం ఫలితాలను సాధించినట్లు పేర్కొన్నారు.

వేడుకగా శ్రీనివాస కల్యాణం



కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

సదుం: మండలంలోని బూరగమందలోని శ్రీశ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి కల్యాణోత్సవం వేడుకగా జరిగింది. కార్యక్రమానికి మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి కుటుంబ సభ్యులు ఉభయదారులుగా వ్యవహరించారు. అనంతరం గరుడ వాహనంలో దేవదేవుడు గ్రామ వీధుల్లో విహరించారు. మునుస్వామి, వెంకటరమణ ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది. వ్యవసాయ సలహా మండలి జిల్లా సభ్యుడు పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పెద్దిరెడ్డి ఇందిరమ్మ, పెద్దిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, గణేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పాల్గొన్న పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, భక్తులు

చిన్నారులకు బహుమతులు



బహుమతులు అందుకున్న చిన్నారులు

పలమనేరు: పట్టణ సమీపంలోని కళామందిరంలో నైతిక విలువలపై చిన్నారులకు సాగుతున్న వేసవి శిక్షణలో భాగంగా శనివారం నిర్వహించిన పరీక్షల్లో ప్రతిభ చూపిన నలుగురికి బహుమతులు అందజేశారు. నిర్వాహకుడు తులసీనాథం నాయుడు మాట్లాడుతూ చదువుతో పాటు సంస్కారం, విలువలను నేర్పాలనే ఉద్దేశంతో ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

సమస్యలపై తక్షణం స్పందించాలి



మాట్లాడుతున్న ఎంపీపీ యువరాజు

వి.కోట: గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చొరవ చూపి తక్షణం పరిష్కరించాలని ఎంపీపీ యువరాజు సూచించారు. శనివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాలువల శుభ్రత, వీధి లైట్లు, చెత్త సేకరణ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కరెంట్ బిల్లులు ఎక్కువ రావడంతో పలువురు పథకాలను పొందలేక పోతున్నారని కార్యదర్శులు ఈ సందర్భంగా ఎంపీపీకి విన్నవించారు. వెంటనే ఆయన రెస్కో ఎండీతో మాట్లాడారు. ఎంపీడీఓ మహేష్ పాల్గొన్నారు. అనంతరం ముదరందొడ్డి పంచాయతీ సుద్దుల కుప్పం సచివాలయం, రైతుభరోసా, విలేజ్‌క్లీనిక్, డెయిరీ నిర్మాణ పనులను ఎంపీపీ పరిశీలించారు. సర్పంచ్ దామోదరం, బీసీ సెల్ అధ్యక్షుడు భూపతి యాదవ్, నాయకులు నారాయణస్వామి, దామోదర్, ప్రసాద్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

రక్తి కట్టించిన దుర్యోధన వధ



దుర్యోధన, భీమ పాత్రధారుల యుద్ధ సన్నివేశం



కొలువుదీరిన పాండవుల విగ్రహాలు

గుడుపల్లె: యామగానిపల్లె శ్రీద్రౌపదీ ధర్మరాజుల ఆలయ మహా భారత ఉత్సవాల్లో భాగంగా శనివారం దుర్యోధనుని వధ ఘట్టం రక్తి కట్టించింది. ఆలయం సమీపంలోని గుడి సత్రం వద్ద దుర్యోధనుని ప్రతిమను ఏర్పాటు చేశారు. ఈ ప్రతిమ వద్ద పాండవులు, ద్రౌపదీ విగ్రహాలను ఉంచారు. అనంతరం దుర్యోధనుడు, భీముడు, ద్రౌపది వేషధారులు అక్కడికి చేరుకున్నారు. దుర్యోధన, భీమ పాత్రధారుల యుద్ధ సన్నివేశాలు జనాన్ని రంజింపజేశాయి. ఉరేగింపు జరిగింది. రాత్రి భక్తులు అగ్నిగుండం ప్రవేశం చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వేల సంఖ్యలో జనం రావడంతో గ్రామంలో సందడి నెలకొంది. ఆదివారం పట్టాభిషేకం పొంగళ్లు నిర్వహించనున్నారు.

బాంబ్ బ్లాస్టింగ్‌తో బెంబేలు



రోడ్డుపై వాహనాలను ఆపివేసిన దళితవాడ ప్రజలు

- ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్తులు
- వాహనాలన్నీ నిలిపివేసి నిరసన

గుడిపాల: చెన్నై-బెంగళూరు ఎక్స్‌ప్రెస్ హైవేలో బాంబ్ బ్లాస్టింగ్ చేస్తూ రాళ్లన్నీ గ్రామం వైపు రావడంతో ఆగ్రహించిన గ్రామస్తులు శనివారం సాయంత్రం వాహనాలన్నింటినీ ఆపివేసి ఆందోళన చేశారు. పశుమంద దళితవాడ పక్కలో చెన్నై-బెంగళూరు ఎక్స్‌ప్రెస్ హైవే పనులు చేస్తున్నారు. ఈ పనులకు చేస్తున్న బ్లాస్టింగ్ మూలాన ఇళ్లు బీటలుబారుతున్నాయని గతంలోనే పనుల నిర్వాహకులకు తెలియజేశారు.

అయితే పట్టించుకోకుండా బ్లాస్టింగ్ చేయడంతో శనివారం సాయంత్రం ఇళ్ల ఆవరణలో ఆడుకుంటున్న పిల్లల పక్కన రాళ్లు పడ్డాయి. అదృష్టశాత్తు ప్రమాదం బారిన పడలేదు. రాళ్లు పడటంపై ఆగ్రహించిన దళితవాడ ప్రజలు కంపెనీకి సంబంధించిన వాహనాలన్నింటినీ ఆపివేశారు. పనులు చేస్తున్న వారిని నిలదీశారు. దీనిపై గుడిపాల పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు.